భారతీయ జనతా పార్టీ - తెలంగాణ
BHARATIYA JANATA PARTY
Telangana
www.bjptelangana.org

Dr. Shyamaprasad Mukherjee Bhavan
Opp: Exhibition Grounds
Nampally, Hyderabad -500 001.
✆: 040-24653311, 24653535
Fax: 040-24653929
e mail:**bjptgonline@gmail.com**

తేది: 23.06.2017

# పత్రికా ప్రకటన

దేశ సమగ్రత, సమైక్యతల కొరకు పాటుపడిన గొప్ప రాజనీతిజ్ఞుడు డా॥ శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని, ఒకే దేశంలో ఇద్దరు ప్రధానులు, రెండు జెండాలు, రెండు రాజ్యాంగాలు ఉండడానికి వీల్లేదని, వీసా లేకుండా కాశ్మీర్‌లో పర్యటిస్తానని ప్రకటించి, అడుగుపెట్టగానే కాశ్మీర్ ప్రభుత్వం అరెస్ట్‌చేసి జైల్లో నిర్బంధించగా, అనుమానాస్పద స్థితిలో జూన్ 23న ప్రాణాలు కోల్పోయారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డా॥ లక్ష్మన్ నివాళులు అర్పించారు.

బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నేడు నిర్వహించిన డా॥ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ సంస్మరణ దినం సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించిన అనంతరం ప్రసంగిస్తూ... ఓట్లు-సీట్లు- ఎన్నికల కొరకు మాత్రమే రాజకీయాలు ఉండకూడదని, ప్రతి ఒక్కరిలో జాతీయ భావం కలగాలని డా॥ శ్యామప్రసాద్ ముఖర్జీ కోరుకున్నారు.

కాంగ్రెస్ పార్టీ సంకుచిత రాజాకీయాల వల్ల కాశ్మీర్ నేటికీ రావణకాష్టంలా కాలుతున్నది. దేశంలో పేదరికం, నిరుద్యోగం, దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు కాంగ్రెస్ పార్టీ అనుసరించిన రాజకీయాలే కారణమని డా॥లక్ష్మన్ ఘాటుగా విమర్శించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ కులం, మతం, ప్రాంతంగా ప్రజలను విడదీసే రాజకీయాలు చేసిందని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ అసలు రంగును గుర్తించి దేశవ్యాప్తంగా తగిన బుద్ధి చెబుతున్నారని, అయినా కాంగ్రెస్ నాయకులలో మార్పు రావడం లేదని డా॥ లక్ష్మన్ అన్నారు.

కాశ్మీర్‌లో వేలాదిమంది కాశ్మీరీ పండిట్‌లు కాశ్మీర్‌ను వదిలి వెళ్లాల్సి వచ్చిందని, దేశంలోని ఇతర ప్రాంతాలలో కాందిశీకులుగా దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారని దీనికి కాంగ్రెస్ ఏం సమాధానం చెబుతుందని, కాంగ్రెస్ పాలన వల్లే ఆర్టికల్ 370 కొనసాగుతుందని, పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు నిరంతరం సరిహద్దుల్లో దాడులు చేస్తుంటే వారికి గట్టి బుద్ధి చెప్పే విధంగా సర్జికల్ స్ట్రైక్స్ ద్వారా ఉగ్రవాద శిబిరాలను ధ్వసం చేస్తే దీన్ని కూడా కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేసిందని, ఇది ప్రతి భారతీయ పౌరుడు ఖండించాల్సిన విషయమని డా॥ లక్ష్మన్ అన్నారు.

దేశంలో అవినీతిరహిత పాలన అందించేందుకు, దేశాన్ని అగ్రభాగాన నిలబెట్టేందుకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ విశేషంగా కృషిచేస్తున్నారని, దేశ ప్రజలు, ప్రధానంగా యువత ప్రధానికి పూర్తి మద్ధతు ఇవ్వాలని డా॥ లక్ష్మన్ కోరారు. దేశం కొరకు పోరాడి ప్రాణాలు అర్పించిన మహనీయులను గుర్తుంచుకుని వారికి నివాళులు అర్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని, డా॥ ముఖర్జీ సిద్ధాంతాలు, విధానాలను కొనసాగించడమే వారికి అర్పించే నిజమైన నివాళి అని, వారి త్యాగాన్ని దేశ ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని డా॥ లక్ష్మన్ అన్నారు.

కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యరాలు శ్రీమతి వై. గీత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు శ్రీ చింతా సాంబమూర్తి, శ్రీ జి. ప్రేమేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు శ్రీ ఎస్. కుమార్, శ్రీమతి వి. చాయాదేవి, మాజీ శాసనసభ్యులు బద్దం బాల్ రెడ్డి, శ్రీమతి కాట్రగడ్డ ప్రసూన్న, శ్రీ నేరేళ్ల ఆంజనేయులు, మాజీ డిజిపి శ్రీ వి. దినేష్ రెడ్డి, చైల్డ్ వెల్ఫేర్ వైస్ చైర్మన్ శ్రీ బి. వెంకట్ రెడ్డి, రాష్ట్ర మీడియా కన్వీనర్ శ్రీ వజ్జా సుధాకర్ శర్మ, రాష్ట్ర కార్యాలయ కోఆర్డినేటర్ శ్రీ దాసరి మల్లేశం, రాష్ట్ర యువమోర్చా అధ్యక్షులు శ్రీ గుండగోని భరత్ గౌడ్, ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కాటం నర్సింహా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**కార్యాలయ కార్యదర్శి**